వడ్డెర ST సాధన సమితి
Estd. 2018
Reg. No. 1651 of 2018

అనంతపురం,
తేదీ .

To,

శ్రీ తలారి రంగయ్య గారు,
అనంతపురం నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు,
అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం

From,

అనంతపురం నియోజకవర్గం వడ్డెరలు

గౌరవనీయులైన అనంతపురం నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు, శ్రీ తలారి రంగయ్య గారికి,

విషయం: వడ్డెర్ల న్యాయమైన ST డిమాండు పై పార్లమెంటు లో లేవనెత్తి, అక్కడ సంబంధిత బిల్లు పాస్ అయ్యే దిశగా కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ MP లకు విన్నపం

అయ్యా,

వడ్డెర మరియు వివిధ పేర్లతో, భరత ఖండం అంతా విస్తరించియున్న మేము, దేశంలోని కట్టాడాలన్నీమా రక్తం మరియు చెమటతో నిర్మించిన, అతి పెద్ద సంచార, నిర్మాణ శ్రామిక తెగలము.

బ్రిటిష్ పాలనలో, మమ్మల్ని, నేర జాతులుగా(క్రిమినల్ ట్రైబ్స్) ముద్రించడం వల్ల, క్రమంగా, సాంఘిక దోపిడీకి గురికాబడ్డాము. ఇలాంటి తెగలకు, స్వతంత్రానంతరం, 1952 లో DNT లుగా పేరు మార్చినప్పటికీ, చెప్పుకోదగ్గ చేయూత లభించక, మేము, అన్ని రంగాల్లో వెనకబడిపోయాము.

1976 SC/ST యాక్టు ద్వారా, చాలా రాష్ట్రాల్లో వడ్డెరలు, SC/ST లుగా గుర్తింపు పొందారు. ఇదే 1976 SC/ST యాక్టు, ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోని DNT లను ST లు గా గుర్తించి, మా వడ్డెర్లను మాత్రం విస్మరించడంతో, BC లుగానే మిగిలిపోయాము. 1976 నుండి, మా తెలుగు వడ్డెర్లు, ST కోసం పోరాడుతూనే ఉన్నారు.ఏ కులం లో లేనటువంటి, శారీరక హింస మరియు ప్రాణాపాయ ప్రమాదాలతో కూడిన వృత్తి లో ఉన్న మా వడ్డెరలకు, BC లో అందించే చేయూత చాలక, వృత్తి సంబంధిత సాంఘిక సమస్యల ఊబిలో చిక్కుకు పోతున్నాము. విద్య, ఆర్థిక, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో వెనకబడ్డ మేము, చెప్పుకునే దిక్కులేక పోవడం వల్ల, సంఘంలో దాడులకు కూడా గురి అవుతున్నాము.

ఇప్పటికే, జాతీయ పార్టీలతో సహా అన్ని ముఖ్య పార్టీలు, తెలుగు వడ్డెర్ల ST హక్కుకు వారి మ్యానిఫెస్టోల ద్వారా స్పష్టంగా తెలిపారు.మద్దతు పలకడమేకాదు, ఇప్పటికే AP లో వడ్డెర్లను ST లో చేర్చేందుకు, ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీ ప్రారంభించిన అధ్యయన పర్యటనల నేపథ్యంలో, వడ్డెర్ల ST అర్హత మరియు ఆవశ్యకత అంశం పార్లమెంటు లో లెవనెత్తి, పార్లమెంటు లో సంబంధిత బిల్లు పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని, మా గౌరవ పార్లమెంట్ సభ్యునికి విన్నపించు కుంటున్నాము.

మా బ్రతుకులు బాగు పడాలంటే, నిర్దిష్ట వనరులు సమకూర్చి, మెరుగైన విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ తో పాటు, మాకు అట్రాసిటీ చట్ట రక్షణ కూడా ఇవ్వగల మరియు మేము న్యాయంగా ఉండవలసిన ST జాబితాలో మమ్మల్ని చేర్చే విధంగా, పార్లమెంటు లో చేపట్టబోయే రాజ్యాంగ ప్రక్రియలో, మీ పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ధన్యవాదములతో,

ఇట్లు,

అనంతపురం నియోజకవర్గం వడ్డెరలు

Note: అనంతపురం నియోజకవర్గం వడ్డెరల పేరు, ఫోన్ నంబర్ మరియు సంతకాలతో కూడిన పత్రాలను ఈ విజ్ఞప్తికి జత చేస్తున్నాము.

Dr. Chandrakala Jeripeti
President
Vadderla ST Sadhana Samiti
Phone/Whatsapp: 9491042052
Mail: od@vsss.info
Website: www.vsss.info